## మధుబాబు



# డెత్ వారెంట్

# డెత్ వారంట్

## మధుబాబు

**DEATH WARRENT**
By
**MADHU BAABU**

Published by :
**SATYA VANI PUBLICATIONS**
Machavaram, Vijayawada - 520 004
Phone : 0866 - 2438659

Edition :
**2009**

Price :
**Rs. 60-00**

Cover Design :
**Durga Rao**

Printers :
**CHAITANYA OFFSET PRINTERS**
Vijayawada - 3

Ph : 2438659

సత్యవాణి పబ్లికేషన్స్

మాచవరం, విజయవాడ - 520 004

# డెత్ వారంట్

## నాంది

'ఏం కావాలి సార్?'

'రెండు ఇడ్లీ.'

'రెండు ఇడ్లీ చాలా, ఇంకేమైనా కావాలా?'

'ఇంకేమీ వద్దు, కాసిని మంచినీళ్ళు యివ్వు.'

'అదిగో జగ్గు గ్లాసులు ప్రక్క టేబుల్‌మీద వున్నాయి. పోసుకుని తాగండి.'

ముఖంమీద ఎవరో లాగిపెట్టి గుద్దినట్లు అయింది ఆ సమాధానం విన్న శరత్‌కి.

ఎన్నో రోజుల నుంచి ఆ హోటల్‌కి వస్తున్నాడు తను. అందరి మాదిరిగానే మర్యాదగా మాట్లాడుతున్నాడు.

అందరి మాదిరిగానే బిల్లు పే చేస్తున్నాడు. మరి ఎందుకా నిర్లక్ష్యం?

అతని ప్రశ్నకు సమాధానం లభించకముందే రాకెట్ మాదిరి వచ్చాడు సర్వర్.

"ఇడ్లీ రెడీ సార్" అంటూ ప్లేటును ఠప్‌మని శబ్దం వచ్చేలా అతని ముందు పడేశాడు.

ప్లేటులో వున్న నీళ్ళు కలిపిన చట్నీ మాదిరి తన షర్టుమీద పడకుండా వెనక్కి జరుగుతూ కోపంగా చూడటానికి ప్రయత్నించాడు శరత్.

ఎడమ చేతిలో మరో అరడజను ప్లేట్లను పేర్చుకుని ఖాళీగా వున్న కుడిచేతిని నడుముమీద వేసుకొని ఠీవిగా నిలబడ్డాడు సర్వర్. శరత్ నోటి వెంట ఏదయినా మాట వెలువడిన మరుక్షణం పోరాటం ప్రారంభించటానికి సిద్ధంగా వున్నట్లు కనిపిస్తోందవి అతని వాలకం.

తల వంచేసుకొన్నాడు శరత్. టిఫెన్ ప్లేటును ముందుకు లాక్కున్నాడు. బ్రహ్మాండమయిన యుద్ధంలో అఖండ విజయం సాధించినట్లు నవ్వుకుంటూ ఇంకో టేబిల్ దగ్గిరికి పోయాడు సర్వర్.

"ఎవర్రా అతను?" ప్రశ్నించాడు ఆ టేబిల్ దగ్గిర కూర్చుని వున్న నలుగురు కస్టమర్స్‌లో ఒకతను.

"ఎవరో కాలేజీ స్టూడెంట్ సార్! ప్రతిరోజు ఠంచన్‌గా తొమ్మిందికి వస్తాడు. రెండు ఇడ్లీ తప్ప ఇంకేమి తినడు. కాఫీ కూడా తాగడు. ఇలాంటివాళ్ళు ఇంకో పదిమంది రోజూ వస్తే నెత్తిన గుడ్డ వేసుకుపోతాడు. మా ఓనర్" హోటల్‌కి వచ్చే ప్రతిమనిషి రెండు ఇడ్లీలతోపాటు, మరో పదిరకాల టిఫెన్లు తిని, అరడజను కప్పుల కాఫీ తాగి తీరాలనే రూల్ ఏదో వున్నట్టు చెప్పాడు వారికి సర్వర్.

"ఇటువంటి శాల్తీ కనబడి చాలా రోజులు అయింది. ఒకసారి పలకరించి వస్తాను" అంటూ లేచి శరత్ కూర్చున్న టేబిల్‌ని సమీపించాడు ఒక కస్టమర్.

ఒక ఇడ్లీలో సగభాగాన్ని మాత్రమే తిన్నాడు శరత్. గొంతుకు అడ్డం పడినట్లు అనిపించడంతో, ప్రక్క టేబిల్‌మీది గ్లాసును అందుకుని జగ్‌లో నుంచి నీళ్ళు వంపుకున్నాడు.

"ఏ వూరు గురూ మనది?" అతని ముందు కూర్చుంటూ అడిగాడు ఆ కస్టమర్.

సమాధానం చెప్పలేదు శరత్. ఆ ప్రశ్న తనకు వినిపించినట్లే మంచినీళ్ళు తాగి, ప్లేటుని మరికొంచెం ముందుకు జరుపుకున్నాడు.

"చెవుడు ఏమైనా వున్నదా గురూ మనకి? నా ప్రశ్న వినిపించలేదా?"

చటుక్కున చేతిని చాచి అతని కుడిచేతిని పట్టుకుంటూ రెట్టించాడు అతను.

"నాది... నాది... ఈ ఊరే... చెయ్యి వదలండీ" తడబడుతూ సమాధానం యిచ్చి చేతిని లాక్కున్నాడు శరత్.

అదే సమయంలో అక్కడికి చేరుకొన్నారు మిగిలిన కస్టమర్స్ ముగ్గురూ.

"ఈ ఊరివాడివే అయితే యిక్కడి పద్ధతి ప్రకారం టిఫిన్ తినాలి, ఇంకో విధంగా తినకూడదు" అంటూ శరత్ ముందున్న ప్లేటుని పక్కకు వంచాడు వారిలో ఒకతను.

అపరిశుభ్రంగా వున్న టేబిల్ మీద పడ్డాయి ఇడ్లీలు. ప్లేటులో ఉన్నంత వరకూ పెద్దగా పట్టించుకోని ఈగలన్నీ ఒక్కసారిగా వచ్చి వాటి మీద వాలటం ప్రారంభించాయి.

కడుపులో కెలికినట్లు అనిపించీ, ముఖాన్ని ప్రక్కకు తిప్పుకుంటూ తన నోట్ బుక్స్ తీసుకుని లేచి నిలబడబోయాడు శరత్.

"టిఫిన్ తినకుండా వెళ్ళిపోతావా? అది మంచి పద్ధతేనా?" అతని భుజాలమీద చేతులు వేసి బలవంతంగా కూర్చోబెట్టారు వాళ్ళు.

"ప్లీజ్... నన్నొదిలెయ్యండి... నన్నెందుకిలా వేధిస్తున్నారు? మీకు ఏం అపకారం చేశాను" బేలగా అడిగాడతను.

"టిఫిన్ తినమని అనటం వేధజంచటం కాదు... మర్యాద చేయటం అనిపించుకొంటుంది... తిను... తిను" అంటూ టేబిల్‌మీది ఇడ్లీల్ని ఎడమచేతితో అందుకొని అతని నోటిలో కుక్కాడు ఒకతను.

చేతులు అడ్డం పెట్టుకోవటానికి ప్రయత్నించాడు శరత్. ఆ చేతుల్ని టేబుల్‌కేసి అదిమి పకపకా నవ్వాడు మరొకతను.

పాతికమందికి పైగానే వున్నారు కస్టమర్లు ఆ హోటల్లో. ఆ తతంగాన్ని చూచి వాళ్ళు కూడా నవ్వుతున్నారేగాని, అదేమిటని అడిగే ప్రయత్నం చేయటం లేదు.

అవమానభారంతో కుంచించుకుపోయాడు శరత్. అప్రయత్నంగా బుగ్గల మీదికి జారబోయిన కన్నీటిని బలవంతంగా అదుముకొంటూ, చేతుల్ని వదిలించుకొని, హేండ్ కర్చీఫ్‌తో ముఖం తుడుచుకున్నాడు.

రౌడీలు, ఆకతాయి జనాలు తిరిగే ప్రదేశంలో వుంది ఆ హోటల్. తనవంటి వాడు అక్కడికి రావటం మంచిది కాదని తెలిసి కూడా, రెట్లు తక్కువగా వుంటాయనే ఆశతో వస్తున్నాడు తను. తన మానాన తను తలవంచుకొనిపోతే

ఎటువంటి భయమూ అవసరం లేదనుకున్నాడు.

తప్పయింది తన అంచనా... పరాభవం జరగనే జరిగింది.

"ఏడుస్తున్నావా గురూ? ఆడపిల్లలా ఏడుస్తున్నావా?" అంటూ ముఖంలో ముఖం పెట్టబోయిన ఆ వ్యక్తుల్ని విదిలించుకొని గబగబా ఇవతలికి పారిపోయి వచ్చేశాడతను.

"నలభై ఫైనల్..." ఖంగుమంటున్న కంఠంతో అరిచాడు సర్వర్.

"తినీ తినని టిఫిన్‌కి బిల్లు అవసరం లేదు సార్. మీకు జరిగిన అసౌకర్యానికి చాలా బాధపడుతున్నాను. ఇంకెప్పుడూ ఇలా జరగదని హామీ ఇస్తున్నాను" అని కాష్ కౌంటర్‌లో కూర్చుని వున్న ఓనర్ అంటాడేమోనని ఎదురుచూచిన శరత్‌కి ఎదురయింది తీవ్రమైన నిరాశ.

జరిగింది అసలు తన దృష్టిలోకి రానట్టు నిర్వికారంగా చేతిని చాచాడతను డబ్బుల కోసం.

పైజేబులో పెట్టుకున్న అర్ధరూపాయి తీసి అందించాడు శరత్.

"పదిపైసలు చిల్లర లేదు. రేపు తీస్కోండి" కాయిన్‌ని గల్లాలో వేసుకుని కామ్‌గా చెప్పాడు ఓనర్.

తలవంచుకుని బయటికి నడిచాడు శరత్. ప్రక్కలకు కూడా చూడకుండా రెండు ఫర్లాంగుల దూరంలో వున్న సిటీ బస్‌స్టాప్ దగ్గిరికి వెళ్ళి నిలుచున్నాడు.

అప్పుడు తడుముకుంది అతని కుడిచేయి ఫాంటు జేబుని.

పగలు రాత్రి గుండెలు అలిసిపోయేలా ట్యూషన్ చెప్పి పదిరోజుల పాటు అడగ్గా అడగ్గా క్రిందటి నెల తాలూకు ట్యూషన్ ఫీజు తెచ్చి యిచ్చారు నలుగురు శిష్యులు. ఫెళ ఫెళలాడుతున్న పదిరూపాయల కాగితాలు అవి. అవి జాగ్రత్తగా మడిచి ఫాంటుజేబులో పెట్టుకొని వచ్చాడు. ఖాళీగా వుంది ఫ్యాంటు జేబు. మాయమైపోయింది డబ్బు.

కరెంట్ షాక్ కొట్టినట్టు జలదరించింది అతని శరీరం. విపరీతమైన ఆందోళనతో ముఖం నిండా ప్రత్యక్షమయ్యాయి స్వేదబిందువులు. నెలసరి భత్యం అది... ఆ డబ్బు లేకపోతే ఈ నెలలో మిగిలిన రోజులన్నీ పస్తులు వుండాల్సిందే!

ఫాంటు జేబుల్ని, షర్టుజేబును, ఆఖరికి నోట్‌బుక్స్‌నీ ఖంగారు ఖంగారుగా వెతుక్కుంటుండగా జ్ఞాపకం వచ్చిందతనికి.

వాళ్ళపనే ఇది!

హోటల్లో తనచుట్టూ చేరి అవమానించిన వారిపనే!

తన చుట్టూ చేరి, భుజాల్ని పట్టుకొంటూ, చేతుల్ని నొక్కుతూ నేర్పుగా లాగేసి వుంటారు నోట్లన్నింటినీ...

గిర్రున వెనుదిరిగి హోటల్‌వేపు బయలుదేరాడతను పరుగులాంటి నడకతో.

పాతిక అడుగులు వేయకముందే వాటంతట అవే ఆగిపోయాయి అతని పాదాలు.

ఏం చేస్తాడు తను హోటల్‌కి వెళ్ళి?

అంతమంది చూస్తుండగా అవమానం పొందికూడా ఏమీ చేయలేక తల వొంచుకుని వచ్చేసి, ఇప్పుడు ధైర్యంగా వారిని దొంగ అనగలడా? వాళ్ళు నేరం చేశారని నిరూపించగలడా?

ఎటూ తెగని ఆలోచనలతో శిలావిగ్రహంలా నిలబడిపోయిన అతనిలో చలనం వచ్చింది, రోడ్డుకు ఆవల ప్రక్కన మోటార్‌బైక్‌ని ఆపిన ఒక పోలీస్ ఇన్స్‌పెక్టర్‌ని చూడగానే.

మనస్సును ఆవరించుకొన్న ఆందోళన ఒకింత ఉపశమిస్తుండగా, పది అంగల్లో రోడ్డును క్రాస్ చేసి జరిగినదంతా ఆ ఇన్స్‌పెక్టర్‌తో చెప్పుకొన్నాడు.

"కష్టార్జితం సార్ ఆ డబ్బు... అన్యాయంగా దొంగిలించారు సార్... తొందరగా వెళితే వాళ్ళు అక్కడే దొరుకుతారు సార్..." అని అరిచాడు.

"సారీ మై ఫ్రెండ్, ఆ హోటల్ టూ టౌన్ ఏరియాలో వుంది. నువ్వు టూ టౌన్ స్టేషన్‌లో రిపోర్ట్ ఇవ్వు" తాపీగా సమాధానం ఇచ్చాడు ఆ ఇన్స్‌పెక్టర్.

"ఈలోపల... ఈలోపల వాళ్ళు అక్కడి నుంచి పారిపోతే?" నీరసం వస్తుండగా అడిగాడు శరత్.

"అందుకు నన్నేం చెయ్యమంటావ్? రూల్స్‌కి వ్యతిరేకంగా నడుచుకోమంటావా? నిన్నసలు అంత అజాగ్రత్తగా ఎవడు వుండమన్నాడు? పో... పోయి నీపని చూసుకో వెళ్ళు..." ఉన్నట్టుండి కసురుకున్నాడు ఇన్స్‌పెక్టర్.

"అది కాదు సార్... ఆ డబ్బు లేకపోతే నేను..." మరింత నీరసంగా చెప్పబోయాడు శరత్ తన బాధను.

ఉరిమి చూశాడు ఇన్స్‌పెక్టర్.

"మర్యాదగా అవతలికి పోతావా పోవా?" కోపంగా అన్నాడు.

తన మాటలు అతని చెవికి ఎక్కవని గ్రహించి వెనక్కి వచ్చేశాడు శరత్. హోటల్ దగ్గరికి వెళ్ళి ఆ దొంగలను నిలవరించే ధైర్యం తనకు లేదని అతనికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1315**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**